ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
సోమవారం 13, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

# ప్రభుత్వ పనితీరే కాంగ్రెస్‌కు బలం

## కొడిమ్యాలలో ఉపసర్పంచులు సహా పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

## ప్రజల విశ్వాసమే చేరికలకు కారణమన్న ఎమ్మెల్యే

కొడిమ్యాల, జూలై 12, (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రవ ాలపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం






# పోలీస్ సైరన్ వినబడక...

# చాలా రోజులైంది..?

- అంబులెన్సులు, ప్రైవేట్ వ్యక్తుల వాహనాల్లో మినహా
- పోలీసు వ్యవస్థ పై సన్నగిల్లుతున్న నమ్మకం
- రాత్రి వేళలో రోడ్లపై మద్యం సేవిస్తున్న మందుబాబులు
- ప్రధాన రహదారులకే పరిమితమైన నైట్ పెట్రోలింగ్

**హుజురాబాద్, జూలై 10 ప్రజా జ్యోతి :** ఒకప్పుడు రాత్రి పది దాటితే చాలు కుయ్యుం కుయ్యుమంటూ వాడలన్నీ పోలీస్ వాహనాల సైరన్ మోతతో మారుమోగివి. కానీ పోలీస్ వాహనం సైరన్ సౌండ్ విని చాలా రోజులైంది... అని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల వెంట ఉండే దుకాణదారుల సైతం రాత్రి పది లోపే వారి వ్యాపారాలను మూసివేసి వెళ్లేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితులు హుజురాబాద్ పట్టణంలో కనిపించడం లేదు. పోలీసులు పెట్రోలింగ్ పై దృష్టి పెట్టకపోవడంతో మద్యం దుకాణాలు (వైన్ షాపు) సైతం రాత్రి పది గంటల సమయం దాటిన మూసివేయడం లేదు. బార్ అండ్ రెస్టారెంట్లు, పాన్ షాప్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్లు రాత్రి 11 నుండి 12 గంటలు దాటిన నిర్వహిస్తున్నారు. రాత్రి పది దాటితే రోడ్లపై తిరగాలంటే భయపడే వారు సైతం నేడు నిర్భయంగా ప్రధాన రహదారులపై మద్యం పార్టీలు చేసుకుంటున్నారు. పోలీస్ వాహనం సైరన్ సౌండ్ వినబడితే




# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన :మంత్రి అడ్లూరి

గొల్లపెల్లి జులై 12 ప్రజాజ్యోతి ధర్మపురి నియోజకవర్గ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ఆదివారం గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో కంకణాల వసంత లక్ష్మణ్ దంపతు లకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర సాంఘిక మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు గొల్లపల్లి మండలం రంగధాముని పల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ తమ్ముడు మనోహర్ వివాహ విందు



# కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు

– ఓటరు నమోదు, సవరణలకు ఉచిత సేవలు అందిస్తున్నాం:

– ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ టౌన్, జులై 12 (ప్రజాజ్యోతి ) ఓటరు నమోదు మరియు ఓటరు జాబితా సవరణల కోసం కరీంనగర్ నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సహాయ కేంద్రాలను



# ముఖ్యమంత్రి వ్యాఖ్యలు గర్హనీయం

## – మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**చొప్పదండి, జూలై 12 (ప్రజా జ్యోతి):** పంట పొలాలకు నీళ్లు ఇవ్వమని అడిగితే రక్తార్పణం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండిపడ్డారు. తాను ముఖ్యమంత్రిని అన్న విషయాన్ని పూర్తిగా మరచిపోయి మాట్లాడుతున్నారని, హింసను ప్రేరేపించేలా మాట్లాడడం గర్హనీయమని అన్నారు. బాధ్యత కలిగిన సీఎం హోదాలో ఉంటూ హోం శాఖ బాధ్యతలు కూడా చూస్తూ ఇలా మాట్లాడితే ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేక, పాలన చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. క్షేత్రస్థాయిలో పార్టీకి దారుణమైన పరిస్థితి ఉందనే నిజం తెలిపోవడంతో ఏం చేయాలో అర్థం కాక రేవంత్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని అన్నారు. ప్రాణహిత నీళ్లు దిగువకు వృధాగా వెళుతున్నాయని, వాటిని ఎత్తిపోయమని కేటీఆర్, హరీష్ రావు మాట్లాడితే సీఎం మాత్రం దూషణల పర్వాన్ని ఎంచుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను పట్టుకొని నోటికొచ్చినట్టు మాట్లాడడమేనా రాష్ట్రాన్ని పాలించడం అంటే అని ప్రశ్నించారు. రాజకీయ దురుద్దేశంతో నీటిని ఎత్తిపోయకుండా రైతులను ఆగం చేస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ నేతలను దూషించి వికృత ఆనందం పొందడం పక్కన పెట్టి రైతులకు సాగు నీరు ఇచ్చే అంశంపై సీఎం దృష్టి పెట్టాలని సూచించారు.



# వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామ దేవతలకు జలాభిషేకం



**తిమ్మాపూర్ జూలై 12 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని,గ్రామ ప్రజలపై ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా ఉండాలని సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలోని దేవతలకు భక్తిశ్రద్ధలతో జలాభిషేకం, వరదపాశం పోసే కార్యక్రమన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామ ప్రజలు దేవతలకు జాలాభిషేకం చేసి, వర్షాలు రావాలని ప్రజలు సుభిక్షం, ఉండాలని వ్యవసాయాభివృద్ధి కోరుకుంటున్నారు అనంతరం గ్రామ ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు,మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ కోరేపు లింగారెడ్డి,ఉప సర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య,తాళ్లపెల్లి శ్రీనివాస్,కొర్రి వంశీ,బావండ్ల ప్రవీణ్, గోనెల లక్ష్మి సది,బోయిని సంగీత సతీష్,బోయిని లావణ్య సతీష్,కనపర్తి చంద్రశేఖర్, డైరెక్టర్ తమ్మన్నావేణి రాములు మాజీ కోప్షన్ సభ్యురాలు బీరం మహేశ్వరి,ఆలయ చైర్మన్ రొండ్ల రాజేశ్వర్ రెడ్డి,నాయకులు బొమ్మగాని నారాయణ,గొల్లపెల్లి మల్లేశం,చక్రం ఎల్లయ్య, బుర్ర అంజయ్య, యట రమణారెడ్డి గుర్రాల మధు, చందా వీరేశం,కాల్వ కనుకయ్య పోతుగంటి గణేష్,గ్రామ పెద్దలు రైతులు,మహిళలు, యువకులు, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓటర్ల జాబితా పక్కాగా ఉండాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**– బీఎల్ఓలకు బీఎల్ఏలు సహకరించాలి..**

**వేములవాడ మున్సిపల్ చైర్మన్**

**– 13వ వార్డులో 'ఎస్ఐఆర్' ప్రక్రియ పరిశీలన ఓటు హక్కు**

**– ప్రజాస్వామ్యానికి పునాది: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**



**వేములవాడ,జులై,12:ప్రజాజ్యోతి.** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని, ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. ఆదివారం 13వ వార్డు కొనయిపల్లిలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని స్థానిక నాయకులు మూడపెల్లి నాగరాజు, బిఎల్ఎ సాయిని అంజయ్యలతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను నమోదు చేస్తున్న తీరును పరిశీలించి, ప్రజలతో మాట్లాడి వారి సందేహాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఓటరు జాబితా నమోదు ప్రక్రియపారదర్శకంగా, పకడ్బందీగా సాగాలంటే క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓలకు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన కోరారు. ఇరుపక్షాల సమన్వయంతోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడంసాధ్యమవుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన జాబితా రూపొందుతుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న బీఎల్వోలు వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని తెలిపారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోబీ.ఎల్.వో.లు, బిఎల్ఏ, సాయిని .అంజయ్య, కాంగ్రెస్పార్టీనాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలుపాల్గొన్నారు.

# శ్రీగాధలో శ్రీ పెద్దమ్మ--పెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి భూమిపూజ



**గంభీరావుపేట జూలై 12 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజుల కుల దైవం శ్రీ పెద్దమ్మ--పెద్దిరాజుల ఆలయ నిర్మాణానికి ఆదివారం రోజున భూమిపూజ కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. భూమిపూజ కార్యక్రమం లో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు హాజరైనారు,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, స్వంత గ్రామం లో పెద్దమ్మ గుడి నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు,కృప తో పెద్దమ్మ గుడి నిర్మాణం తొందరగా పూర్తి కావాలని కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీగాధ మాజీ ఎంపీటీసీ పర్శ స్నేహలత ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు పర్స శ్రీనివా స్,మండల అధ్యక్షుడు శాత్రబోయిన లక్ష్మణ్,నాయకులు పర్స రవి, పర్స నారాయణ,పర్స చంద్రయ్య,పర్స మైసయ్య తదితరులు పాల్గొన్నారు,

# మొలంగూర్ ఎస్సీ కాలనీ స్మశాన వాటికలో బోరు మోటార్ వైర్ చోరీ.



**శంకరపట్నం జులై 12 (ప్రజా జ్యోతి)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ శివారులోని ఎస్సీ కాలనీ స్మశాన వాటికలో ఉన్న బోరు మోటార్లోని రాగి వైర్ను దొంగలు కత్తిరించి ఎత్తుకెళ్లారుస్మశాన వాటికలో తాగునీటి కోసం గత సంవత్సరం ప్రభుత్వ నిధులతో వేసిన బోరు వేసి సర్పంచ్ పూదరీ రాజు మోటార్, స్టార్టర్, వైర్లు అమర్చారు. రోజూ వచ్చే వారు, కడసారి కర్మలు చేసే వారు ఈ బోరు నీటిని వినియోగిస్తున్నారు. స్మశానానికి వచ్చిన గ్రామస్తులు బోరు మోటార్ వైర్లు తెగిపడి ఉండడం గమనించి సర్పంచ్ కు సమాచారం ఇచ్చారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి వేళ స్మశానానికి వచ్చి మోటార్ నుండి సుమారు 80 మీటర్ల వైర్ను కత్తిరించి తీసుకెళ్లినట్లు అనుమానిస్తున్నారు. సర్పంచ్ మాట్లాడుతూ స్మశానంలో కూడా దొంగలు పడ్డారు. ఇది చాలా బాధాకరం. స్థానికులు మాట్లాడుతూ రాత్రి స్మశానం దగ్గర లైట్లు లేవు. సీసీ కెమెరాలు లేవు. ఇదే అదనుగా దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు. గ్రామంలో రోజు రోజుకు చోరీలు పెరిగిపోతున్నాయి. పోలీస్ పెట్రోలింగ్ పెంచాలి అని డిమాండ్ చేశారు.



## ఎల్లారెడ్డిపేటలో 50 కిలోల బియ్యం వితరణ

అమ్మ ఫౌండేషన్ చైర్మన్...



ఎల్లారెడ్డిపేట జూలై 12 (ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి పేటమండల కేంద్రంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ మురళి మోహన్ అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న అంగూరి సాగర్ కుటుంబానికి 50 కిలోల బియ్యం సహాయం చేశారు ఆయన భార్య సునీతకు అందజేశారు. చిన్న కుమారులు తరుణ్ ,వరుణ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీమోహన్ ఉషా సునీల్ సామాజిక బాధ్యతగా వహించి అందజేసినట్లు తెలిపారు.

## శ్రీ జగన్నాథ రథయాత్రకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఆహ్వానం



కరీంనగర్ కలెక్టరేట్, జులై12(ప్రజాజ్యోతి)ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్న శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌ను ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రథయాత్ర మహోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు ఉత్సవ విశేషాలను ఎమ్మెల్యేకు వివరించారు. శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరి శంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్ గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, వైద్యులు రాజ భాస్కర్ రెడ్డి, ఎస్ఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బుర్ర మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రల పంపిణీ

రామగిరి, జూలై 12 (ప్రజాజ్యోతి) : జాతీయ నులిపురుగు దినోత్సవాన్ని పురస్కరించుకుని జూలై 13న రామగిరి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 ఏళ్ల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండాజోల్ 400 మి.గ్రా మాత్రలను పంపిణీ చేయనున్నట్లు బేగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తెలిపారు. పాఠశాలలు లేదా అంగన్ వాడీ కేంద్రాలకు హాజరుకాని పిల్లలకు ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి మాత్రలు అందజేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో నులిపురుగుల సమస్యను నివారించి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం లక్ష్యమని తెలిపారు. రామగిరి మండల ప్రజలు తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్రలు వేయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.

## అలుగునూరులో133,134 పోలింగ్ బూత్ లలో ముమ్మరంగా ఓటర్ల నమోదు

**–బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శక్తి కేంద్ర ఇన్చార్జి బొంతల కళ్యాణ్ చంద్ర**



**తిమ్మాపూర్,జూలై 12 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని పోలింగ్ బూత్ 133,134లలో ఓటర్ల నమోదు( ఎస్ ఐ ఆర్) ప్రక్రియ శరవేగంగా, పకడ్బందీగా కొనసాగుతుంది. ఆదివారం రోజున ఈ నమోదు ప్రక్రియను బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సదరు పోలింగ్ బూత్‌ల శక్తి కేంద్రం ఇన్‌ఛార్జి బొంతల కళ్యాణ్ చంద్ర స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ పోలింగ్ బూత్ 133 లో71 శాతం,134 లో 79 శాతం నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందన్నారు. బిఎల్ఓ అధికారులు గౌరీ,లత లు మ్యాపింగ్ , ఓటర్ నమోదు వివరాలను విజయవంతంగా పూర్తి చేయడానికి, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో బిఎల్ఓలు చూపుతున్న చొరవను,ఎన్నికల అధికారుల సమన్వయాన్ని ఆయన ప్రశంసించారు. అలాగే, ఈ ప్రక్రియకు సహకరిస్తున్న స్థానిక ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కిలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా బాధ్యతాయుతంగా ఎస్ఐఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. బూత్ లెవల్ అధికారులతో పాటు పౌర సమాజం కూడా ఇందులో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు ఓటు హక్కు నమోదు చేసుకోని వారు ఎవరైనా ఉంటే, వెంటనే సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి, దరఖాస్తు ఫారాలను అందజేయాలని ఆయన సూచించారు.

## నందిని కాన్వెంట్ వాల్మీకి విద్యాలయంలో స్కాలర్‌షిప్ టెస్ట్

**- 500 మంది విద్యార్థులు హాజరు..**

**- 30 మంది విజేతలకు నగదు బహుమతులు**



కరీంనగర్ టౌన్, జులై 12 (ప్రజాజ్యోతి ) విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించే లక్ష్యంతో నందిని కాన్వెంట్ ఢ వాల్మీకి విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ స్కాలర్ షిప్ టెస్ట్ -2026 విజేతలకు ఘనంగా బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కరీంనగర్ జిల్లాలోని దాదాపు 150 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 500 మంది విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్ పరీక్షకు హాజరయ్యారు. ఇందులో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులను విజేతలుగా ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. పాఠశాలల చైర్మన్, విద్యావేత్త యాదగిరి శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఏర్రం రాజారెడ్డి, ఏకలవ్య చైర్మన్ శ్రీ నరసింహ రావు, పచ్చునూరి సురేందర్ హాజరై విజేతలను అభినందించి నగదు బహుమతులతో సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్ టెస్ట్‌ను నిర్వహిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. నందిని కాన్వెంట్ ఢ వాల్మీకి విద్యాలయంలో నాణ్యమైన విద్యతో పాటు రోబోటిక్స్, అబాకస్, ××ు ఫౌండేషన్, నీట్ కోచింగ్, ఒలింపియాడ్, శాటిలైట్ క్లాసులు వంటి ఆధునిక విద్యా కార్యక్రమాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. స్కాలర్‌షిప్ టెస్ట్‌లో ప్రథమ బహుమతిగా రూ. 5,000, ద్వితీయ బహుమతిగా రూ. 3,000, తృతీయ బహుమతిగా రూ. 2,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కరీంనగర్‌లో బీఆర్ఎస్ ఓటరు సహాయ కేంద్రాల ఏర్పాటు

**– ఓటరు నమోదు, సవరణలకు ఉచిత సేవలు అందిస్తున్నాం:**

**– ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్ టౌన్, జులై 12 (ప్రజాజ్యోతి )** ఓటరు నమోదు మరియు ఓటరు జాబితా సవరణల కోసం కరీంనగర్ నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక సహాయ కేంద్రాలను (హెల్ప్ డెస్క్‌లను) ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. నగరంలోని కిసాన్ నగర్, చింతకుంట ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు సవరణ) సహాయ కేంద్రాలను మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌లతో కలిసి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువులోగా ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను పూర్తి చేయడమే ఈ సహాయ కేంద్రాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, బీఎల్ఓల మధ్య సమన్వయ లోపం కారణంగా కరీం నగర్ నగరంలో ఇప్పటివరకు కేవలం 14 శాతం మాత్రమే ఓటరు సవరణ ప్రక్రియ పూర్తయిందని పేర్కొన్నారు. జూలై 24వ తేదీలోపు మిగిలిన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందని, అయితే ఆన్‌లైన్ సర్వర్లు సరిగా పని చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకుని బీఆర్ఎస్ పార్టీ స్వయంగా ముందుకు వచ్చి నగరంలో 10 కేంద్రాల ద్వారా ప్రజలకు ఆఫ్‌లైన్‌లో దరఖాస్తుల పూర్తి చేయడంలో ఉచిత సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గడ్డి ప్రదీప్ కుమార్, మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, కార్పొరేటర్లు ఎడ్ల సరిత అశోక్, కంసాల శ్రీనివాస్, మేచినేని అశోక్ రావు, ఐలేందర్ యాదవ్, సుంకిశాల సంపత్ రావు, నాయకులు నేతి రవివర్మ, మిడిదొడ్డి నవీన్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, కమల్ గౌడ్‌తో పాటు ఆయా డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.

# కొలువుల కొట్లాటకై వేలాదిగా తరలిరండి


- జులై 15న జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి




కరీంనగర్ కలెక్టరేట్, జులై 12(ప్రజాజ్యోతి)కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జులై 15న హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ లో జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రాభవన్లో మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విభాగాల్లో లక్షల్లో కొలువులు ఖాళీగా ఉన్నాయని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీతో 2014లో మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చి 12 ఏళ్ల గడుస్తున్నప్పటికీ హామీని నెరవేర్చలేదన్నారు. ఉద్యోగాల కోసం ప్రశ్నించే యువతకు సమాధానం చెప్పాల్సిన పాలకులు పకోడీలు బజ్జీలు వేయడం కూడా ఉద్యోగాలే అంటూ వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధ్యతారాహిత్యమైన వైఖరి అన్నారు. పార్లమెంటులో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం కేంద్ర మంత్రిత్వ శాఖలో దాదాపు 10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అలాగే సెంట్రల్ యూనివర్సిటీలు, ఐఐటీలు, ఐఐఎం, లతోపాటు ట్రిబుల్ ఐటీలు, నీట్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఇతర ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర ప్రభుత్వ విద్యాలయాల్లో దాదాపు 37వేల ఉద్యోగాలు భర్తీకి నోచుకోలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సెక్టార్కు అప్పగిస్తూ ఉద్యోగాలను కుదించేస్తుందన్నారుకాంగ్రెస్ మేనిఫెస్టోలోలి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యూత్ డిక్లరేషన్ ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులు అన్నిటిని తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జులై 15న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నాలో యువకులు, నిరుద్యోగులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలనివాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, జి రాజేశం, నాయకులు రాయి కంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, మాతంగి శంకర్, చల్ల లక్ష్మణ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# తన శరీరంపై" బండి" పచ్చ ముద్ర

- బండి సంజయ్ పై అభిమానం చాటుకున్న కార్యకర్త
- బర్త్డే గిఫ్ట్ గా పచ్చబొట్టు వేయించుకున్న మహేష్





మల్యాల, జులై 12, ప్రజా జ్యోతి: తన అభిమాన నాయ కుడికి పుట్టినరోజు సంద ర్భంగా ఒక మంచి కాను కను ఇవ్వాలనుకున్న బీజేపీ కార్యకర్త తన శరీరంపై "బండి "పచ్చ ముద్రను వే యించుకొని తన అచం చల అభిమానాన్ని చాటుకు న్నాడు. కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై తనకున్న అభిమా నాన్ని చాటుకోవాలనుకున్న బిజెపి కార్యకర్త లంబడి పెల్లి గ్రామం మల్యాల మండలానికి చెందిన దూస మహేష్ తండ్రి రాజయ్య బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా బండి సంజయ్ ఫోటోను తన శరీరంపై పచ్చ బొట్టు వేయించుకొని బండి సంజయ్ కు పుట్టినరోజు కానుగా అందించినట్లు మహేష్ తెలిపారు. తాను పచ్చబొట్టు వేయించుకుంటున్న సమయంలో తీసిన వీడియోను బండి సంజయ్ కి పంపి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఒక సాధారణ కార్పొరేట్ స్థాయి నుంచి కేంద్ర హోంశాఖ సహాయక మంత్రిగా ఎదిగిన బండి సంజయ్ అంటే తనకు ఎలలేని అభిమానమని ఆయన తెలిపారు. కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి హోదాలో ఉ ంటూ తనను నమ్మిన పోరుగడ్డ ఉమ్మడి కరీంనగర్ కు కేంద్రం నిధులను మళ్లిస్తూ కరీంనగర్ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆయన తెలిపారు. మల్యాల ఎక్స్ రోడ్ నుండి కాచారం వరకు డబుల్ లైన్ తో తారు రోడ్డు, ఆర్నకొండ నుండి మల్యాల ఎక్స్ రోడ్ వరకు డబుల్ తారు రోడ్డు, కరీంనగర్ నుండి జగిత్యాల వరకు ఫోర్ లైన్ అనుమతికి బండి సంజయ్ ఎంతగానో కృషి చేసినట్లు ఆయన తెలిపారు. కుల సంఘ భవనాలకు నిధులు, కేటాయిస్తూ త్రాగునీటి కొరకై బోర్లు వేయిం చారని, మోదీ కానుకగా పదవ తరగతి చదువుతున్న బాలబాలిక లకు సైకిల్ అందిస్తున్నారని ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న బండి సంజయ్ తన అభిమానాన్ని చురగొన్నారని ఆయన తెలిపారు. బండి సంజయ్ ఎదుగుదలను ఓర్చుకోలేని కొంతమంది బండి సంజయ్ పై తన కుటుంబం పై ఎలాంటి ఎత్తుగడలు వేసినా తనలాంటి అభిమానులు ఉన్నంతవరకు బం డి సంజయ్ కి ఎలాంటి ఆపద రాదని మహేష్ అన్నారు. తను త్వరలోనే బండి సంజయ్ ని కలిసి తన చెయ్యి పై వేయించుకున్న పచ్చబొట్టును చూపిస్తానని బిజెపి కార్యవర్గ సభ్యుడు మహేష్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నక్క అనిల్



మల్యాల, జులై 12 , ప్రజా జ్యోతి: జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలో మల్యాల మండ లానికి చెందిన ఒక వ్యక్తికి ప్రాధాన్యమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి . మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామానికి చెందిన నక్క అనిల్ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కా ర్యదర్శిగా నియమి ంచినట్లు పార్టీ అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఇట్టి విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళ్లేందుకు కృషి చేస్తానని నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నక్క అని ల్ తెలిపారు .నక్క అనిల్ నియామకం పట్ల మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ పనితీరే కాంగ్రెస్‌కు బలం

- కొడిమ్యాలలో ఉపసర్పంచులు సహా పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరిక
- ప్రజల విశ్వాసమే చేరికలకు కారణమన్న ఎమ్మెల్యే



కొడిమ్యాల, జులై 12,(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరగడంతో వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కొండాపురం, నర్సింలపల్లె గ్రామాల ఉపసర్పంచ్‌లు గుండు రాజ్‌కుమార్, నరేష్‌తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసమే పార్టీలో చేరికలకు కారణమని పేర్కొన్నారు. చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కదారి మల్లేశం, ఏయంసి వైస్ చైర్మన్ రాజేష్, సర్పంచ్ సామంతుల గంగవ్వ, అధ్యక్షుడు గోగూరి భూషణ్‌రెడ్డి, నాయకులు నారాయణ గౌడ్, ముత్యం శంకర్, గోల్కొండ రాజు, అజయ్ గౌడ్, సామంతుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ను ధిక్కరించిన కాంగ్రెస్ నాయకులు షోకాజ్ నోటీసులు జారీ

**గంభీరావుపేట జూలై 12 (ప్రజా జ్యోతి):** పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా వ్యవహరించిన మండల కాంగ్రెస్ నాయకులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివారము షోకాజ్ నోటీసులు జారీ చేసింది. గంభీరావు పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా నిమ్మల తిరుపతి గౌడ్ ను పీసీసీ అధికారికంగా ప్రకటించగా మండలానికి చెందిన కొంతమంది నాయకులు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఇటీవల పత్రికా సమావేశం నిర్వహించి నిరసన కార్యక్రమం తెలిపినట్లు షోకాజ్ లో తెలిపింది. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినట్లు జిల్లా పార్టీ దృష్టికి వచ్చినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. పార్టీ నియమావళి విరుద్ధంగా వ్యవహరించి పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించిన వారిపై ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోకూడదో షోకాజ్ నోటీస్ అందిన 48 గంటల లోపు జిల్లా కాంగ్రెస్ కమిటీకి వివరణ ఇవ్వాల్సిందిగా కోరింది. వివరణ సంతృప్తికరంగా లేనిపక్షంలో తదుపరి క్రమశిక్షణ చర్యలు ఎలాంటి నోటీస్ లేకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొంది. సమాధానము ఇవ్వాలని కోరుతూ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఒరగంటి నరసింహులు,గుండెల్ని రాజు, ఎలుక రాజు, గంగి స్వామి, షేక్ నుశ్రాతుల్లా హుస్సేన్ లకు నోటీసులు జారీ చేసింది.

## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైన రసమయి



ఇల్లంతకుంట జూలై12(ప్రజజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ ఫంక్షన్ హాలో ఆదివారం రోజు ఇల్లంతకుంట మాజీ ఎంపీటీసీ కోహెడ భాస్కర్ ఁగౌతమి ల కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీం-ర్వదించిన మనకొండూర్ మాజీ ఏం ఎల్ ఏ రసమయి బాలకిషన్ మాజీ జెడ్ పీ టి సి సిద్ధం వేణు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

## శ్రీ సాయి ఇండస్ట్రీస్‌ను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ,జులై,12:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి ఇండస్ట్రీస్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీస్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి సంస్థను ప్రారంభించారు. అనంతరం పరిశ్రమలోని వివిధ విభాగాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పరిశ్రమల స్థాపన వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. పారిశ్రామిక రంగ అభివృద్ధితో పాటు ప్రాంత ఆర్థిక ప్రగతికి కూడా ఇటువంటి పరిశ్రమలు దోహదపడతా యని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తూ పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు చెక్.. ట్రాక్టర్, ట్రైలర్ స్వాధీనం

### – ఇద్దరు నిందితుల అరెస్ట్.. కేసు నమోదు

**కరీంనగర్ క్రైం, జూలై 12, (ప్రజాజ్యోతి):** అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై కరీంనగర్ రూరల్ పోలీసులు కొరడా ఝుళిపించారు. అనుమతులు లేకుండా మానేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి, ట్రాక్టర్, ట్రైలర్‌తో పాటు ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. కరీంనగర్ రూరల్ సీఐ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం 7 గంటల సమయంలో కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న ట్రాక్టర్‌ను తనిఖీ చేయగా,ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు లేకుండా మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించారు. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ కన్నం ప్రశాంత్ (25), గోల్లపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలం, పెద్దపల్లి జిల్లా, అలాగే ట్రాక్టర్




యజమాని కుర్ర రాజేశం (50), కిసాన్‌నగర్, కరీంనగర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఇసుకతో ఉన్న ట్రాక్టర్, ట్రైలర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా, నిల్వలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ విజయరమణరావు ప్రత్యేక పూజలు



పెద్దపల్లి, ప్రతినిధి జూలై 12 ప్రజా జ్యోతి; (ప్రజాజ్యోతి): పెద్దపల్లి పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పెద్దమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముదిరాజ్ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టినరోజు సందర్భంగా పేద లకు అన్నదానం

### – వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వేములవాడ,జులై,12:ప్రజాజ్యోతి.** వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారం తో 1919 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజున టిటిడి ధర్మశాల రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా వ్యవసాయ మా ర్కెట్ కమిటీ వైస్,చైర్మన్,కనికరపు. రాకేష్ పుట్టిన రోజు సందర్భంగా వీరి మిత్రబృందం భాను సంతోష్ వినయ్ ప్రణయ్ అన్నదానం చేశారు. కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ నాగుల చంద్రశేఖర్ గొండ ప్రసాద్ వెన్నెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# 42వ డివిజన్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు

## - పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**కరీంనగర్ కార్పొరేషన్, జులై 12(ప్రజా జ్యోతి ):-**కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్ భగత్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న 'ఓపెన్ జిమ్' పనులను , కరీంనగర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో, సీఎస్ఆర్ - కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా కరీంనగర్ నగరానికి మొత్తం 18 ఓపెన్ జిమ్‌లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగానే 42వ డివిజన్‌లో ఈ అధునాతన ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే



సదుద్దేశంతోనే ఈ జిమ్‌లను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు సునీల్ రావు తెలిపారు.

# శాయంపేటలో భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభం, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు హాజరు



**జమ్మికుంట, జులై12 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో నూతన భారత్ పెట్రోల్ పంపు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, ప్రొఫెసర్ ఖాసీం, ఆర్టీఐ కమిషనర్ భూపాల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరై పెట్రోల్ పంప్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కేంద్రాలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బోయిని సమ్మయ్య మరిన్ని వ్యాపార రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సాయిరాం న్యూరో చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గొల్లపెల్లి జులై 12 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండలం వెంగాళాపూర్ గ్రామంలో సాయిరాం న్యూరో చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పరీక్షలు మందుల పంపిణి నిర్వహించిన డాక్టర్ ప్రణిత ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి విశేష స్పందన లభించింది అని ఆమె కొనియాడారు శిబిరంలో చిన్నారులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి తల్లిదండ్రులకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ప్రముఖ వైద్యురాలు డాక్టర్ ప్రణిత చిన్నారులను పరీక్షించి అవసరమైన వైద్య సూచనలు అందించారు అనంతరం అర్హులైన రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు డాక్టర్ ప్రణిత మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందిస్తే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు శిబిరంలో పాల్గొన్న సర్పంచ్ మేడిపెల్లి రాంరెడ్డి వార్డు మెంబర్ బొంకంటి అంజవ్వ మామిడిపెల్లి లక్ష్మి వనపర్తి రాజేందర్ బెక్కెం నర్సయ్య వనపర్తి బాలయ్య మరియు ప్రజలు పాల్గొన్నారు పూరి ప్రజలు సాయిరాం న్యూరో చిల్డ్రన్స్ హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్ ప్రణితకు మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు

## వానదేవుడి కరుణ కోసం కప్పతల్లి ఆట సంప్రదాయబద్ధంగా గ్రామస్తుల ప్రత్యేక ప్రార్థనలు

**బుగ్గారం, జూలై 12 ( ప్రజాజ్యోతి ):** వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు. గ్రామ పెద్దలు, రైతులు, యువకులు కలిసి కప్పను అలంకరించి గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామస్తులు నీళ్లు పోస్తూ వానదేవుడిని ప్రసన్నం చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం గ్రామ మహిళలు గ్రామ దేవతలకు వరద పాశం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలు సమృద్ధిగా పండాలని, రైతులకు పంట నష్టాలు కలగకుండా చూడాలని, గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు నెలకొనాలని మొక్కులు చెల్లించు కున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతం ాలుగా వస్తున్న ఈ కప్పతల్లి ఆచారాన్ని ఇప్పటికీ కొనసాగి ంచ డం విశేషమని గ్రామ పెద్దలు తెలిపారు.



ప్రకృతిపై ఆధారపడి జీవించే రైతాంగం వర్షాల కోసం చేసే విశ్వాసపూర్వక ప్రార్థనలకు ఈ సంప్రదాయం ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయాన్ని కొనసాగించారు.

# ఘనంగా ముదిరాజుల పెద్దమ్మ తల్లి పట్నాల బోనాలు..

## పెద్దమ్మను దర్శించుకున్న ప్రభుత్వ విప్ విజయరమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి జూలై 13 ప్రజా జ్యోతి;**పెద్దపల్లి పట్టణంలోని తెనుగు వాడలో శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్యలను ఆలయ నిర్వాహకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య జిల్లా మత్స్యశాఖ కార్మిక సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య, భూతగడ్డ సంపత్ గంగుల సంతోష్‌తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# నీరు నిలువ కుండా చేసిన కౌన్సిలర్. మామిండ్ల. అమర్వ లక్ష్మిరాజం




**వేములవాడ ,జులై, 12:ప్రజాజ్యోతి.** వేముల వాడ 26వ వార్డు లో ఉన్న కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ముందు వర్షము నీరు నిలుస్తు న్నది అని స్కూల్ పిల్లలకుఇ బ్బం దిఅవుత ుందని స్కూల ్,యాజమా న్యం26వ వార్డ్,కౌన్సిలర్ దృష్టికి తీసుకు రాగానే వెంటనే స్పందించి పిల్లల ఆసౌ కర్యము గమనించి వెంటనే మొరం పో యించి, తాత్కా లికవ రిష్కార ంచేశారు. సి .సి,రోడ్, కొరకు మునిసిపల్సమావే శంలో,చర్చిం చి,చైర్మన్,కమిషినర్,తో మాట్లా డి,సీ.సీరోడ్,పోస్తాను అనిఅన్నారు. అందుకు స్కూల్, యజమాన్యం,స్థానికులుకృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన :మంత్రి అడ్లూరి



గొల్లపెల్లి జులై 12 ప్రజాజ్యోతి ధర్మపురి నియోజకవర్గ అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని రాష్ట్రసాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ఆదివారం గొల్లపల్లి మండలం అగ్గిమల్ల గ్రామంలో కంకణాల వసంత లక్ష్మణ్ దంపతులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర సాంఘిక మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు గొల్లపల్లి మండలం రంగధాముని పల్లి గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు మహేందర్ తమ్ముడు మనోహర్ వివాహ విందు వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు గొల్లపల్లి మండల కేంద్రనికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఆవుల ప్రవీణ్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం పరామర్శించారు ప్రవీణ్ కు మెరుగైన వైద్యం అందించడానికి తన వంతుగా సహకరిస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కథలాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడికి జిల్లా స్థాయి పదవి

**కథలాపూర్, జులై 12(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు గజేంగి నందయ్య ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు నూతనంగా నియమితులైన నాగరాజు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకంతో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని నూతన జనరల్ సెక్రటరీ పేర్కొన్నారు. కాగా కథలాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా పులి హరిప్రసాద్‌కు బాధ్యతలు అప్పగిస్తారన్నా చర్చ మండలంలో జోరుగా సాగుతోంది. ఇప్పటికే దూకుడుమీదున్న హరిప్రసాద్‌కు మండల అధ్యక్షుడి బాధ్యతలు చేపడితే పార్టీ బలోపేతంతో పాటు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రేసుగుర్రంలా పనిచేస్తారని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు.

## సర్ కార్యక్రమం గడువులోగా పూర్తి చేయాలి

సింగిరెడ్డి నరేష్ రెడ్డి

**బీమారం జూలై 12: ప్రజా జ్యోతి** భీమరం మండలంలోని కమ్మరిపేట, రాగోజీపేట గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి సూచించారు. సర్ కార్యక్రమం ఇన్‌చార్జ్ అంగడి ఆనంద్ కుమార్‌తో కలిసి గ్రామాల్లో బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమై కార్యక్రమం పురోగతిని సమీక్షించారు ఈ కార్యక్రమంలో కమ్మరిపేట సర్పంచ్ కోటగిరి గంగరాజు, లింగం గౌడ్, భీమవరం సర్పంచ్ చెక్కపల్లి సంజీవ్ స్వాతి, బీఎల్‌ఓలు, బీఎల్‌ఏలు మధు, వినీత్, కాంగ్రెస్ నాయకులు చెక్కపల్లి శంకర్, చుక్క తిరుపతి, కోటగిరి రాజేశం, పడవల రాజారెడ్డి, బర్కం శేఖర్, పిట్టల రాజారెడ్డి, బందెల గంగాధర్, ఆవ శంకర్, సుమలత, హైమద్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో ఇబ్బందులు.. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కరువు

- నిరక్షరాస్యులకు అవగాహన కల్పించడంలో పాలకవర్గాల వైఫల్యం
- పంచాయతీల్లో ప్రత్యేక కార్యక్రమాలు లేక ఓటర్ల ఆందోళన
- ఫారాలు నింపడంలో నానా తంటాలు పడుతున్న ఓటర్లు

**కథలాపూర్, జులై 12(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా సాగడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఫారంలను నింపడంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చదువురాని వారు అవసరమైన వివరాలు నమోదు చేయలేక ఎవరిని సంప్రదించాలో తెలియక అవస్థలు పడుతున్నారు. ఒకవైపు బిఎల్‌ఓలు విధుల ఒత్తిడిని ఎదుర్కొంటూనే, మరోవైపు ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యుల సంఖ్య అధికంగా ఉండటంతో వారి కృషికి పూర్తి స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. ప్రజాప్రతినిధులు, పంచాయతీ పాలకవర్గాల సహకారంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఒకటి రెండు గ్రామాల్లో మాత్రమే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తూ ఎస్ఐఆర్ నమోదులో భాగస్వామ్యం అవుతున్నారు. అన్ని గ్రామస్థాయిలో ప్రత్యేక కౌంటర్లు కార్యక్రమాలు నిర్వహిస్తే ఓటర్ల ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కానీ అలాంటి కార్యాచరణలేమి లేకపోవడం కేవలం గ్రామాల్లో మైకుల ద్వారా ఫారాలు నింపి పాలన తేదీలోపు బిఎల్‌ఓలకు అందజేయాలంటూ చెప్పడంతోనే సరిపెట్టుకుని చేతులు దులుపుంటున్నారు. దీంతో గ్రామస్థులు స్వయంగా ఇతరుల సహాయం తీసుకుని ఫారంలు నింపాల్సిన పరిస్థితి నెలకొంది. ఎస్ఐఆర్‌పై ప్రజలకు సరైన అవగాహన కల్పించడంలో సంబంధిత శాఖలు, గ్రామ పాలకవర్గాలు విఫలమయ్యాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక సహాయ కేంద్రాలు, అవగాహన కార్యక్రమాలు కనిపించకపోవడంతో నమోదులో తప్పులు జరిగితే ఏం చేయాలో తెలియక ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు 2002 ముందు, తర్వాత వివరాలు తెలియజేయడం, ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు వెంటనే స్పందించి నిర్ణీత గడువు ముగిసే లోపు ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు, ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా అవగాహన కల్పించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిరికొండలో క్రషర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం

- మంత్రికి వినతిపత్రం అందజేసిన సర్పంచ్, రైతులు, యువకులు

**బుగ్గారం, జూలై 12 (ప్రజాజ్యోతి):** బుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 74లో ప్రతిపాదిత క్రషర్ యూనిట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఏర్పాటు చేయవద్దని గ్రామ పంచాయతీ పాలక మండలి ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ మేరకు గ్రామ సర్పంచ్ ధర్మరాజు ఆధ్వర్యంలో గ్రామ రైతులు, యువకులతో కలిసి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. క్రషర్ ఏర్పాటు వల్ల వ్యవసాయ భూములు, పర్యావరణం, భూగర్భ జలాలు, గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ధూళి కాలుష్యం, శబ్ద కాలుష్యం పెరిగి రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి క్రషర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని



కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జెల విజయ్, వార్డు సభ్యులు లింగాల శంకర్, అనపురం సతీష్, కేతిరెడ్డి తిరుపతిరెడ్డి, గజ్జెల నవ్య–-రాజేష్, బంద్ర సత్తమ్మ–-శ్రీనివాస్, యువజన నాయకులు డిల్లి బాబురావు, గజ్జెల లక్ష్మణ్ స్వామి, దొనకొండ అనిల్, దబ్బేట సురేష్, పంచిత చంద్రశేఖర్, కాసాడి మహేష్, పంచిత రంజిత్, పంచిత రాజు, రైతులు నక్కసత్తయ్య, పంచిత ఎర్రయ్య, జాంగా మల్లేష్‌తో పాటు గ్రామ రైతులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, సిరిపాటి వేణును చైర్మన్‌గా నియమించాలని డిమాండ్

**జగిత్యాల టౌన్, జూలై 12 (ప్రజా జ్యోతి):** జగిత్యాలలో మన బేడ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షుడు కళ్యాణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రభుత్వం ముందు పలు ముఖ్య డిమాండ్లను ఉంచారు. ఎస్సీ గ్రూప్-1లోని 15 ఉపకులాల సమగ్ర అభివృద్ధి కోసం రూ. 10 వేల కోట్ల నిధులతో ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి, దానికి రాష్ట్రసంఘ అధ్యక్షుడు సిరిపాటి వేణును చైర్మన్‌గా నియమించాలని కోరారు. గుడిసెల్లో జీవిస్తున్న 80 శాతం బేడ బుడగ జంగాల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, అలాగే జగిత్యాల జిల్లా కేంద్రంలో సంఘ భవన నిర్మాణం కోసం 500 నుండి 600 గజాల స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు బుర్రకథ, బాగోతం సంప్రదాయ కళాకారులకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, పెన్షన్ సౌకర్యం అందించాలని మరియు ఎస్సీ-1 గ్రూపు విద్యార్థులకు అదనపు కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో స్థాయిలోనే కుల ధ్రువీకరణ పత్రాలు సులభంగా జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సందర్భంలో, 2024లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన ద్వారా తమ వర్గ హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ నాయకుడు మల్లు రవి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి



లక్ష్మణ్ కుమార్‌లకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంపీ అర్వింద్ కుమార్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, సత్యం, కల్వకుంట్ల సంజయ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ప్రవీణ్, మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు తమ వర్గ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా నాయకులు నాము శంకర్, కళ్లెం కళ్యాణ్, సిరిగిరి తిరుపతి, మోటం శంకర్, ఈర్ణల సంపత్, ఎదురుగట్ల ప్రసాద్, తూర్పాటి అంజన్న, సదువుల ఉదయ్, నాం గణాద్రి, ఎదురుగట్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ సైరన్ వినబడక...
# చాలా రోజులైంది...?

- అంబులెన్సులు, ప్రైవేట్ వ్యక్తుల వాహనాల్లో మినహా
- పోలీసు వ్యవస్థ పై సన్నగిల్లుతున్న నమ్మకం
- రాత్రి వేళలో రోడ్లపై మద్యం సేవిస్తున్న మందుబాబులు
- ప్రధాన రహదారులకే పరిమితమైన నైట్ పెట్రోలింగ్




**హుజురాబాద్, జులై 10 ప్రజా జ్యోతి:** ఒకప్పుడు రాత్రి పది దాటితే చాలు కుయ్యుం కుయ్యుమంటూ వాడలన్నీ పోలీస్ వాహనాల సైరన్ మోతతో మారుమోగివి. కానీ పోలీస్ వాహనం సైరన్ సౌండ్ విని చాలా రోజులైంది... అని పట్టణ ప్రజలు పేర్కొంటున్నారు. ప్రధాన రహదారుల వెంట ఉండే దుకాణదారుల సైతం రాత్రి పది లోపే వారి వ్యాపారాలను మూసివేసి వెళ్లేవారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితులు హుజురాబాద్ పట్టణంలో కనిపించడం లేదు. పోలీసులు పెట్రోలింగ్ పై దృష్టి పెట్టకపోవడంతో మద్యం దుకాణాలు (వైన్ షాపు) సైతం రాత్రి పది గంటల సమయం దాటిన మూసివేయడం లేదు. బార్ అండ్ రెస్టారెంట్లు, పాన్ షాప్ లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటల్లు రాత్రి 11 నుండి 12 గంటలు దాటిన నిర్వహిస్తున్నారు. రాత్రి పది దాటితే రోడ్లపై తిరగాలంటే భయపడే వారు సైతం నేడు నిర్భయంగా ప్రధాన రహదారులపై మద్యం పార్టీలు చేసుకుంటున్నారు. పోలీస్ వాహనం సైరన్ సౌండ్ వినబడితే కిలోమీటర్ మేర పరిగెత్తే వారు నేడు వారి సొంత వాహనాలు అక్రమంగా అదే సైరన్ పెట్టుకొని రాత్రి వేళలో పట్టణ శివారులోని హోటళ్ల యజమానులను బెదిరిస్తున్నట్లు సమాచారం.

**- ప్రైవేట్ వ్యక్తుల వాహనాల్లో పోలీస్ సైరన్**

హుజురాబాద్ పట్టణానికి చెందిన కొంతమంది అధికార పార్టీ నాయకుల వాహనాల్లో అక్రమంగా సైరన్ ఏర్పాటు చేసుకొని ప్రజలను, వ్యాపారస్తులను భయాందోళన కు గురిచేస్తున్న సంఘటనలు నిత్యం జరుగుతున్న పోలీసులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది నాయకులు పోలీసులమంటూ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిసింది.

**- రోడ్లపైనే మద్యం పార్టీలు**

పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ చేయకపోవడంతో కొంతమంది రోడ్లపైనే మద్యం పార్టీలు చేసుకుంటున్నారు. పోలీసులు పట్టించుకోకపోవడంతో ఏదేచ్ఛగా రోడ్లపై నే మద్యం పార్టీలు చేసుకుంటూ రోడ్లపై వెళ్లే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

**- వసతులు ఉన్న... పనులు సున్నా...**

గత ప్రభుత్వం శాంతి భద్రత విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో పోలీసులకు నూతన వాహనాలు (ఇన్నోవా, గ్లామర్ ) కొనుగోలు చేసింది. కానీ పోలీసులు మాత్రం శాంతి భద్రతల కోసం పనిచేయడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం**

హుజురాబాద్ పట్టణ శివారులోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ అటువైపుగా వెళ్లే వారిపై అనుచితంగా ప్రవర్తించిన సంఘటనలు నిత్య కృతంగా మారాయి. అలాగే పట్టణంలోని పలు వీధుల్లో సైతం నైట్ పెట్రోలింగ్ లేకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇటీవల జరిగిన ఓ సంఘటనే దీనికి ఉదాహరణ....

**- పోలీసు వ్యవస్థ పై సన్నగిల్లుతున్న నమ్మకం**

ఓవైపు గంజాయి మరోవైపు వ్యభిచారం ఇలా చెప్పుకుంటూ పోతే హుజురాబాద్ పట్టణంలో చాలా సంఘటనలు జరుగుతున్నాయి. ఇటీవల పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఒక ద్విచక్ర వాహనం దొంగతనం జరిగిన సంఘటన మరువకవ ఐందే మరొక సంఘటన జరిగింది. ఇలా పోలీసుల నిర్లక్ష్యం వల్ల నేరాలు జరుగుతూనే ఉన్నాయి.

**- ప్రధాన రహదారులకే పరిమితమైన పెట్రోలింగ్**

రాత్రి వేళల్లో ప్రజలకు మేమున్నామంటూ నమ్మకం కల్పించాల్సిన పోలీసులు నేడు కేవలం ప్రధాన రహదారుల వెంట పెట్రోలింగ్ నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ప్రధాన రహదారుల వెంట ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు,హోటల్లు, బార్లు, వైన్స్ లు మూసి వేయించేందుకు పెట్రోలింగ్ వాహనాల్లో పోలీసులు రాగానే విద్యుత్ దీపాలు ఆర్పి వేసి వాహనం ముందుకు వెళ్లగానే యదేచ్ఛగా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నైట్ పెట్రోలింగ్ ని పునరుద్ధరించి నేరా లను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జగిత్యాల ప్రగతిలో మరో మైలురాయి:

- కేవీ భవన నిర్మాణానికి శంకుస్థాపన
- విద్యాభివృద్ధికి సర్కార్ పూర్తి సహకారం: మంత్రి అడ్లూరి
- సీఎం రేవంత్ రెడ్డి చొరవతో 5 ఎకరాల భూమి కేటాయింపు: ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- నాణ్యమైన విద్యకు కేంద్రీయ విద్యాలయమే చిరునామా: ఎంపీ అరవింద్
- సమిష్టి కృషి ఫలించింది.. జగిత్యాలకు కేవీ రాక!
- తాత్కాలిక భవనంలో తరగతుల ప్రారంభానికి కలెక్టర్ సత్యప్రసాద్, ముందస్తు చర్యలు



**జగిత్యాల టౌన్, జూలై 12 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని చలగల్ వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలో కేంద్రీయ విద్యాలయ (కేవీ) భవన నిర్మాణానికి ఆదివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా కలిసి ఘనంగా భూమిపూజ నిర్వహించారు.

**సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో విలువైన భూమి కేటాయింపు: మంత్రి అడ్లూరి**

ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతర కృషితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక సహకారంతో వాలంతరీ వ్యవసాయ క్షేత్రంలోని ఐదు ఎకరాల విలువైన భూమిని కేంద్రీయ విద్యాలయానికి కేటాయించామన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకులాల ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సౌకర్యాలు అందిస్తున్నామని, ధర్మపురి నియోజకవర్గానికి కూడా మరిన్ని విద్యాసంస్థలు తీసుకురావాలని ఎంపీ ధర్మపురి అరవింద్‌ను ఆయన కోరారు.

**కేవీలు నాణ్యమైన విద్యకు ప్రతీకలు: ఎంపీ ధర్మపురి అరవింద్**

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. జగిత్యాలకు కేవీ రావడం అందరి సమిష్టి కృషి ఫలితమేనన్నారు. కేవీని మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్ అవసరాల కోసం మరో ఐదు ఎకరాలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచవ్యాప్తంగా 1,289 కేవీలు ఉన్నాయని, ఆస్ట్రోనాట్ రాకేష్ శర్మ, సినీనటి ఐశ్వర్య రాయ్ వంటి ప్రముఖులు ఇక్కడే చదువుకున్నారని గుర్తుచేశారు. పార్లమెంట్ పరిధిలో సైనిక్ స్కూల్ ఏర్పాటుతో పాటు జగిత్యాలకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తాన్నారు.

**రాష్ట్రంలో విద్యా విప్లవం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మరియు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల వంటి విద్యా సంస్కరణలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలను కూడా ప్రభుత్వం పెంచిందని తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నప్పటికీ, మిగిలిన సమయంలో ప్రజా సంక్షేమం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**జగిత్యాల విద్యా కేంద్రంగా మారుతోంది: ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఈ విద్యాసంస్థను తీసుకురావడానికి నిరంతరం కృషి చేశానని, జగిత్యాల పరిసర ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. వాలంతరీ కేంద్రంలో సహజ వ్యవసాయంపై మళ్లీ పరిశోధనలు ప్రారంభించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

**తాత్కాలిక భవనంలో తరగతులకు ఏర్పాట్లు: కలెక్టర్ బి. సత్యప్రసాద్**

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి సమీపంలోని అత్యంత విలువైన భూమిని కేవీకి కేటాయించామని, శాశ్వత భవనం పూర్తయ్యే వరకు తాత్కాలిక భవనంలోనే కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, అనంతరం శాశ్వత ప్రిన్సిపాల్ నియామకం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్. దినేష్, జగిత్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, చలగల్ గ్రామ సర్పంచ్ జున్ను రాజేందర్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూదన్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.